క్లుప్తంగా

తాగునీరు.. వృథా



నల్లా నుంచి వృథాగా పోతున్న తాగునీరు

చిలుకూరు : మండల కేంద్రంలోని 10వార్డులో తాగునీరు వృథాగా పోతుంది. మంచినీటి నల్లాకు మూతలు లేకపోవడంతో కొన్ని రోజులుగా నీరు వృథాగా పోవడంతో పాటు వీధులు బురదమయం అవుతున్నాయని ఆ వార్డు ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై గ్రామసర్పంచ్‌కు, కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే నల్లాకు మూతలు ఏర్పాటు చేసి వృథా నీటిని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెద్దచెరువులో వలకు చిక్కిన పదిన్నర కేజీల చేప



పదిన్నర కేజీల రవ్వ చేపను చూపిస్తున్న మత్స్యకారుడు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ శివారులో గల పెద్దచెరువులో ఆదివారం మత్స్యకారులు చేపల వేట సాగించారు. కాగా ఆ చెరువులో పదిన్నర కేజీల బరువున్న ఓ రవ్వ చేప వలకు చిక్కినట్లు మత్స్యకారులు తెలిపారు.

ఘనంగా గంగమ్మ జాతర



ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

నడిగూడెం : మండల కేంద్రంలో గంగమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యాదవులు ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, అధిక సంఖ్యలో యాదవులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ



బియ్యం అందజేస్తున్న షేక్ అలీపాషా

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన పిడమర్తి గోపిచంద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతడి దశదిన కర్మలో భాగంగా గోపిచంద్ కుటుంబానికి సర్పంచ్ షేక్ సలీమారంజాన్ ఆదివారం 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు షేక్ అలీపాషా, ఆవుల వెంకటయ్య, మిన్నయ్య, నర్సింహారావు, శ్రీను, మధు, కిషోర్, తదితరులు ఉన్నారు.

మహేంద్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లేశం



నేరేడుచర్ల : పట్టణానికి చెందిన నోముల మల్లేశం మహేంద్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆదివారం సిద్దిపేటలో జరిగిన సంఘం సమావేశంలో మల్లేశంను నియమించారు. మల్లేశం గతంలో మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పనిచేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం



రత్నవరంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని రత్నవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కరపత్రాలు అందజేసి వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బండారు శోభారాణి, నాయకులు షేక్.లతీఫ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వారు.. పూడ్చడం మరిచారు

- రోడ్ల వెంట టీ ఫైబర్ కేబుల్ ఏర్పాటుకు తవ్విన గుంతలు
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



చిలుకూరు- దూదియాతండా రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న గుంత



దూదియాతండా రోడ్డులో వైన్స్‌షాపు సమీపంలో తవ్వి వదిలేసిన గుంత



సీత్లాతండా రోడ్డులో కనకదుర్గమ్మ గుడి సమీపంలో ప్రమాదకరంగా..



నారాయణపురం నుంచి బిక్యాతండా వెళ్లే రోడ్డులో ..

చిలుకూరు : గ్రామాలను కలిపే లింక్‌రోడ్ల వెంట నిత్యం ఏదో ఒక పైపులైన్ పేరుతో గుంతలు తవ్వుతూనే ఉన్నారు. కాని సంబంధిత అధికారులు పనులు పూర్తికాగానే సకాలంలో ఆ గుంతలను పూడ్చివేయకపోవడంతో నిత్యం ఏదో ప్రమాదం చోటు చేసుకుంటూనే ఉంది. ఇటీవల మండల పరిధిలోని దూదియాతండా, సీత్లాతండా, నారాయణపురం మీదుగా కోదాడ మండలం బిక్యాతండా వరకు టీ ఫైబర్ కేబులుకు సంబంధించి కాంట్రాక్టర్ గుంతలు తవ్వారు. కాని ఆ గుంతలను తీసి, కేబుల్ లైన్ వేసి నెలలు గడుస్తున్నా నేటి వరకు తమకేమి పట్టనట్లుగా ఆ గుంతలు పూడ్చకుండా వదిలేశాడు సదరు కాంట్రాక్టర్. దీంతో ఆ గుంతల వల్ల నిత్యం ఆయా రోడ్లలో ప్రయాణించే వాహనదారులు రాత్రి సమయంలో గుంతలు కనపడక ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో రోడ్డు కిందకు దిగే సమయంలో గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల ఈ గుంతల వల్ల ఆయా రోడ్లలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు గుంతల వద్ద ఎలాంటి సూచికబోర్డులు లేకపోవడంతో 20మందికి పైగా గాయాలపాలయ్యారు. గుంతల ఉన్న ప్రదేశంలో ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్లు వెంట ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి ప్రమాదాలను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా : మాజీ ఎమ్మెల్యే



ఎర్రవరంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో నూతనంగా వెలసిన శ్రీదూళ్లగుట్ట బాల ఉగ్రనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహకరిస్తానని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తక్కువ సమయంలో ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో ఒకటిగా నిలవడం స్వామి వారి మహిమ అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు తనవంతుగా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మండలంలోని గణపవరంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఆమె పరామర్శించారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి



మాట్లాడుతున్న మాశెట్టి బుజ్జి

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలోని నిత్యాన్నదాన సత్రంలో నూతనంగా నిర్మిస్తున్న వాసవీకన్యకామాత దేవాలయ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రకమిటీ అధ్యక్షుడు మాశెట్టి బుజ్జి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రం కమిటీ అధ్యక్షుడు మాశెట్టి బుజ్జి మాట్లాడారు. సమావేశంలో సత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి గెల్లి విద్యాసాగర్, సభ్యులు వంగవేటి వేణుగోపాలరావు, చల్లా ప్రకాశరావు, ఓరుగంటి నరసింహారావు, చీదెళ్ల నాగభూషణం, పాలిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



హుజూర్‌నగర్‌రూరల్ : హైదరాబాద్‌కు వెళ్తున్న ఎక్సైజ్ పోలీసులు, గౌడ సంఘం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తిదారుల సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు యరగాని రామస్వామి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని కోకపేటలో రూ.5కోట్లతో గీత వృత్తిదారుల ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి చేపట్టిన భూమిపూజ కార్యక్రమానికి తరలివెళ్లినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సతీష్‌రెడ్డి, ఎస్‌ఐ సైదులుగౌడ్, హుజూర్‌నగర్ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ, దొంతగాని మట్టయ్యగౌడ్, యరగాని కిరణ్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోపిగౌడ్, వెంకన్నగౌడ్, నరసయ్యగౌడ్, నవీన్, పలువురు ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన గౌడ సంఘ నాయకులు

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లోని కోకాపేటలో గౌడ ఆత్మీయ భవనం భూమి పూజ కార్యక్రమానికి పట్టణం నుంచి పలువురు గౌడ సంఘ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఎక్సైజ్ అధికారులు సతీష్‌రెడ్డి, సైదులు, వెంకన్న, సంఘ నాయకులు వల్లపుదాసు కృష్ణ, మట్టపల్లి, రామస్వామి, శ్రీనివాస్, కిరణ్, గోపి, వెంకన్న ఉన్నారు.

నిత్యావసర సరుకులు, చీరల పంపిణీ



నిత్యావసర సరుకులు, చీరలు అందజేస్తున్న వాసవీక్లబ్ నిర్వాహకులు

మునగాల : మండల కేంద్రంలోని వాసవీభవన్‌లో ఆదివారం వాసవీక్లబ్ గ్రేటర్, వాసవీ ఫ్యామిలీస్, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ కార్యక్రమాన్ని సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పవిత్రం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విశిష్ట అతిథులుగా వాసవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తాళ్లపెల్లి రాము పాల్గొని డాన్ టు డెస్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా దేశానికి సేవలు అందిస్తున్న దేశ సైనికులకు సన్మానం, రైతులకు పురుగుల మందులు, ఎరువుల బస్తాలు, వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు 25కేజీల బియ్యం, గర్భిణులకు, 30మంది నిరుపేద మహిళలకు ఉచితంగా చీరలు అందజేశారు. అనంతరం స్థానిక అయ్యప్ప దేవాలయం, పెట్రోల్ బంక్, వాసవీభవన్‌ల వద్ద పది సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి, జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవిక్లబ్స్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, అర్వపల్లి పద్మ, తోట రమాదేవి, కార్యదర్శులు చక్కా కిశోర్, అర్వపల్లి ఉషారాణి, శ్వేత, కోశాధికారులు అర్వపల్లి రామారావు, చిల్లంచర్ల శ్రీదేవి, 104ఫస్ట్ లేడి వంగవేటి లక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలిశెట్టి నవీన్, జాయింట్ ట్రెజరర్ ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ సతీష్‌కుమారు, రీజనల్ చైర్మన్ లోకేష్, రీజనల్ సెక్రటరీ సైదారావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్ట్ అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

హుజూర్‌నగర్ : నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై పీడీ యాక్ట్ అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో రైతులు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలను పంపిణీ చేస్తున్న వారిపై, వ్యాపారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, వారిపై పీడీయాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామంటూ ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రూ.లక్ష రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కకు వినతుల వెల్లువ



సూర్యాపేటలో భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందిస్తున్న సీఆర్పీలు

భానుపురి : విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సీఆర్పీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు షేక్ మహబూబ్ బాషా, కంచర్ల మహేందర్‌లు తమ సమస్యలను విన్నవించారు. 15 సంవత్సరాలుగా విద్యాశాఖలో పనిచేస్తున్న మమ్మల్ని క్రమబద్ధీకరించలేదని, సరైన వేతనం అందడం లేదన్నారు. రవాణా చార్జీలు, హెల్త్ కార్డులు ఏవి లేవని, చనిపోయిన సీఆర్పీలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకటరెడ్డి, కోశాధికారి కట్టా రాజు, మహిళా కార్యదర్శి అన్నపూర్ణ, సఫియా పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం సీట్లు కేటాయించాలి..

దేశవ్యాప్తంగా ఓబీసీలకు 50శాతం టికెట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీని ప్రకటించినందున తెలంగాణలోనూ అదేవిధంగా అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరుతూ తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అంజియాదవ్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భట్టి పాదయాత్రకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు భరోసా కల్పిస్తుందన్నారు.

సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని..

తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, దళితబంధు పథకంలో అవినీతిపై సీబీఐ విచారణ చేపట్టేలా డిమాండ్ చేయాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ వినతిపత్రం అందించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరశురాం ఇదే విషయాలపై వినతిపత్రం అందించారు.

బొడ్రాయి వార్షికోత్సవాలు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సూర్యానాయక్‌తండా... గ్రామంలో బొడ్రాయి 3వ వార్షికోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు ఎత్తుకెళ్లి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య వెంకన్న, ఎంపీటీసీ వాంకుడోతు జ్యోతిసైదానాయక్, ఉప సర్పంచ్ భూక్య విజయ, శ్రీరాములు, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రజా ఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు ఎస్‌కే మోహిన్, ఎస్‌కే జానీపాషా, దొంతగాని జగన్ కోరారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఆక్రమణలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. తక్షణమే అక్రమ నిర్మాణాలు నిలిపి వాటిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు వేముల నాగరాజు, ఎండీ యాసిన్, సలీంబాబా, రాఫ్‌బాబా, షారు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నడిగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జూలై 4,5 తేదీల్లో నిర్వహించనున్న ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు బాదె నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఏళ్ల తరబడి యువత సమస్యలను పరిష్కరించడంలో, యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నవీన్, కార్తీక్, గణేష్, నాగరాజు, రాంబాబు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

నేరేడుచర్ల : మండలానికి చెందిన యూటీఎఫ్ సీనియర్ నాయకుడు బుడిగే వెంకటేశ్వర్లు (57) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సరికొండ అనిల్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వెంకటేశ్వర్లు గరిడేపల్లి మండలం తుంబాయ్‌గడ్డ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తున్నారని, సంఘం బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో నాయకులు వై.సైదిరెడ్డి, బసవ కోటేశ్వర్‌రావు, కృష్ణయ్య, అక్కయ్య, నరసింహారావు, వెంకటనర్సయ్య, రామారావు, సైదులునాయక్, పిచ్చయ్య, శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్, రైతు సంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

వయోవృద్ధులపై వేధింపులు అరికట్టాలి



ఎస్‌ఐకి వినతిపత్రం అందజేస్తున్న వయోవృద్ధుల సంఘం నాయకులు

మునగాల : వయోవృద్ధులపై వేధింపులను అరికట్టాలని వయోవృద్ధుల సంఘం ఉపాధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి అన్నారు. వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన వారోత్సవంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు వయోవృద్ధులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్‌ఐ లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వేధించడం నేరమని, కుటుంబ పెద్దలను మార్గదర్శకులుగా ఎంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, వయోవృద్ధులను పోషించే కనీస బాధ్యత పిల్లలదేనన్నారు. ప్రతి మండల కేంద్రంలో వయోవృద్ధుల కోసం వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని, వయోవృద్ధులకు ఉచితంగా బస్సు, రైలు పాసులు జారీ చేయాలని కోరారు. వయోవృద్ధులు ఉచిత హెల్ప్‌లైన్ నం 14567 పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ముస్కుల గోవిందరెడ్డి, అధ్యక్షుడు నారాయణ రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె.రామకృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమన్న, నాగిరెడ్డి విజయమ్మ, ఉప్పుల పిచ్చమ్మ, మండల నాయకులు ఏ.వెంకటరెడ్డి, కె.లింగారెడ్డి, ఏ.భిక్షంరెడ్డి, జాన్‌రెడ్డి, గోపాలం పాల్గొన్నారు.

వీరారెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలి



వీరారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకుడు ఉస్తేల వీరారెడి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. చింతలపాలెంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలో ఆదివారం వీరారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వీరారెడ్డి చివరి శ్వాసవరకు తనజీవితాన్ని కమ్యూనిస్టు పార్టీకి, ప్రజా సేవకు అంకితం చేశాడని అని అన్నారు. వీరారెడ్డి స్ఫూర్తిగా ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి, చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి, పాపిరెడ్డి, నాయకులు వీరబాబు, రామారావు, వెంకటరెడ్డి, సత్యం, కొండలు, శ్రీను, రామారావు, సీతమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు

కోదాడఅర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యానాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించేందుకు సోమవారం సూర్యాపేటలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం ముఖ్యనాయకులు, జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయి నాయకులు, మహిళా సంఘం, రైతు సంఘం, కూలీ సంఘం నాయకులు పాల్గొంటారని తెలిపారు. గిరిజనుల సమస్యలపై రాష్ట్ర, జాతీయ నాయకుల సమక్షంలో చర్చించి రాబోయే కాలంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం అయ్యే విధంగా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సమావేశానికి అసెంబ్లీ వారీగా గిరిజన నాయకులు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేటి నుంచి పాఠశాలల్లో పఠనోత్సవాలు



ఎండీ సలీంషరీఫ్, ఎంఈఓ కోదాడ

కోదాడఅర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో నేటి(సోమవారం) నుంచి ఈనెల 31వరకు అన్ని పఠనోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కోదాడ డివిజన్ ఎంఈఓ ఎండీ సలీంషరీఫ్ తెలిపారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు రోజు ప్రతీ తరగతికి ఒక పిరియడ్‌ను పఠనానికి కేటాయించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు ప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు బోధనలో అంతర్భాగంగా పిల్లలతో పాఠ్యాంశాన్ని 10నిమిషాల పాటు బామ్యపఠనం(పెద్దగా చదవడం) చేయించాలని, కీలక పదాలను నల్లబల్లపై రాయాలని సూచించారు. రోజు గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడానికి ఒక పీరియడ్ కేటాయించాలన్నారు. వారంలో మూడు రోజులు మాతృభాషను, మరో మూడు రోజులు ఆంగ్ల భాషలోని కథల పుస్తకాలను చదివించాలన్నారు. విద్యార్థులతో గ్రంథాలయ కమిటీల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రార్థన సమయం (అసెంబ్లీ)లో ప్రతిరోజు ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలతో కథల పుస్తకాలను చదివించాలని, ప్రతి శనివారం పఠన పోటీలు జరపాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో జూలై 10నుంచి 15వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలిచ్చిందన్నారు. బడుల్లో పిల్లల నమోదు కోసం మరోసారి జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టాలని తరగతులకు ఆటంకం కలగకుండా నిర్వహించాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాటించాలని సూచించారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న కల్యాణ్

కోదాడఅర్బన్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లం కల్యాణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, అదే విధంగా సాంకేతిక జీవనంలో క్రీడలు యువతకు ముఖ్యంగా భావించాలన్నారు. కాగా టోర్నమెంట్‌కు హాజరైన క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన రంగిశెట్టి రంగారావును ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బాగ్దాద్, కౌన్సిలర్లు లంక నిరంజన్‌రెడ్డి, ఖాజాభాయ్, ఎస్‌కె మదార్, శ్రీనివాస్, చిన్న విష్ణువర్ధన్‌రావు, రామారావు, తిరపయ్య, భాస్కర్, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.